# 12

## విజయవంతమైన మీ వివాహానికి ...

# గొప్ప మనవల్లను మనవరాల్లను కలిగియుండుటకు యోచన చేయుడి!

మనవళ్ళు మనవరాళ్ళు అందరు కూడ గొప్పవారు. ఒక వేళ సందేహముంటే వారి అమ్మమలను తాతయలను అడగండి. ఏదిఏమైనప్పటికి, చాలా స్పష్టముగా మాట్లాడినట్టయితే కొంతమంది మనవల్లు మనరాల్లు ఇతరులకంటే కూడ మంచి వారు. వారు ఆరోగ్యమైనవారు, ఇంకా ప్రాముఖ్యముగా చూసినట్టయితే వీరు మొదటిగా దేవుని వాక్యమును వెతుకువారు. మీరు వివాహము చేసుకొన్నప్పుడు పిల్లలు కావాలని కోరుకుంటారు. అదేవిధముగా చూస్తే మనవల్లు మనవరాల్లు కూడ కలిగియుండాలని అనుకుంటారు. ఒక స్పష్టమైన కారణములోను గొప్ప మనవళ్ళు మనవరాళ్ళను కలిగియున్నామని తెలుపుటకు ప్రయత్నించులాగున నీవేమైన చేయగలవా?

మొదటిగా, నూతనముగా జతపరచబడినవారు ఎందుకు మనవళ్ళను మరియు మనవరాళ్ళను కలిగియుండాలనుకుంటారో ఒక సారి చూద్దాం.

(1) బహుశ వారు చాలా కొద్ది కాలములోనే తల్లిదంగ్రులౌతారు. చాలా మంది వివాహాపు జంట చాలా త్వరగా లేదా ఆలస్యముగా పిల్లలను కలిగియుందురు. వాస్తవానికి పిల్లలను కలిగియుండుటయనేది వివాహము యొక్క ఉద్దేశము. "మీరు ఫలించి అభివృద్ధి పొంది, విస్తరించి, భూమిని నింపండి" (ఆదికాండము 1:28) అని దేవుడు మొట్ట మొదట్టి జంటకు చెప్పాడు. కాబట్టి స్త్రీ పురుషులు వివాహములు చేసుకొని మానవ జాతి విస్తరించులాగున పిల్లలను కలిగి యుండాలని దేవుడు ఉద్దేశించాడు.[1]

(2) యౌవ్వనస్థులు తాము తీసుకోనే నిర్ణయాలు రానున్న తరాలపై ప్రభావము చూపుతాయని గమనించవలసినవారమైయున్నారు. అబ్రాహాము పశువులకాపరులకు మరియు లోతు పశువుల కాపరులకు కలహము పుట్టినప్పుడు లోతు ఎక్కడ నివసించాలో నిర్ణయించుకొనే అవకాశమును అబ్రాహాము లోతుకు ఇచ్చెను. లోతు సొదొములో నివసించుటకు నిర్ణయించుకొని (ఆదికాండము 13:10, 11), తన కుటుంబానికి భయంకరమైన పర్యావసనాలతో కూడిన నిర్ణయాన్ని తీసుకొన్నాడు.[2] తప్పుడు నిర్ణయాలవలన వచ్చు ప్రభావము అనేక తరాలపాటు ఉండుటను గురించి నిర్గమకాండము 20:5, 6లో ఉదహరించబడింది:

> ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు! నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరములవరకు కరుణించువాడనై యున్నాను.

ఒక విధముగా ఇది పిల్లలు తండ్రుల దోషములను స్వతంత్రించుకొందురని చెప్పుట లేదు కాని తలిదండ్రుల పాపము వలన వచ్చు పర్యవసానములు పిల్లల యొక్క రెండవ తరము

మూడవ తరము, వరకు అనుభవిస్తారని గుర్తు చేస్తుంది.[3] దీనికి ప్రతిగా ఇశ్రాయేలీయులు విధేయులై యున్నట్టయితే వారి పిల్లలు రానున్న అనేక తరములవరకు దీవించబడుదురని దేవుడు చెప్పాడు.[4]

(3) తల్లిదండ్రులు పిల్లలను ఎలా పెంచారనేది వారి మనవరాళ్ళు మనవళ్ళు మరియు వారి తరువాతి తరముపై ప్రభావము చూపును. అయిదవ ఆజ్ఞను తెలిపిన తరువాత దేవుడు తనకు తాను ఈ నియమాన్ని తెలిపాడు "నీ తండ్రిని తల్లిని సన్మానింపుము"– దీనికి దేవుడు ఒక కారణమును కూడ జతపరచాడు: "నీవు దీర్ఘాయిష్మంతుడగునట్లు నీ తల్లిని తండ్రిని తల్లిని సన్మానించుము" (నిర్గమకాండము 20:12). పిల్లలు తిరుగుబాటు చేస్తే ఆ దేశము విడదీయబడుతుందని ఈ వాక్య భాగము హెచ్చరించుచున్నది. పౌలు ఈ నియమాన్ని నూతన నిబంధన క్రింద ఉన్నవారికి అన్వయింప జేశాడు (ఎఫెసీయులకు 6:1, 2). ఈ నాడు కూడ తిరుగుబాటు చేయుపిల్లలు రానున్న తరాలపై ప్రతికూలమైన ప్రభావాన్ని కలిగియుందురు. పిల్లలు విధేయులై ఉండినను అది తలిదండ్రులు పిల్లలకు చిన్న వయస్సులోనే అధికారములో ఉన్నవారిని గౌరవించాలని ఎంతగా బోధించారనేదానిపై ఆధారపడి ఉంటుందని అనుభవాలు తెలియజేస్తున్నాయి.

కాబట్టి మీ మనవళ్ళు మనవరాళ్ళు దీవించబడినవారో లేదా శపింపబడినవారో అనేది కనీసము కొంతవరకైన మీరు మీ పిల్లలను ఎలా పెంచారు అనే దానిపై ఆధారపడియుండును. మీ మనవళ్ళు మనవరాళ్ళు గొప్ప భవిష్యత్తు కలిగియున్నారనే నమ్మకము కలిగియుండునట్లు నీవు నీ పిల్లలను ఎలా పెంచెదవు?

### మీ సొంత ఆరోగ్యమును గూర్చి ఆలోచించండి

మొదటిగా, మిమ్మును గూర్చి మీరు జాగ్రత్తపడుడి. మీరు మీ భాగస్వామి మీ శారీరక ఆరోగ్యమును గూర్చి శ్రద్ధ వహించాలి. లేదంటే మీరు మీ మనమ సంతానాన్ని తెలుసుకొనుటకు ఎక్కువ కాలము జీవించకయుందురు. ఎందుకు మీరు మిమ్మును గూర్చి శ్రద్ధ వహించవలెను?

దేవుడు మీరు ఉపయోగించుకొనుటకై మీ దేహములను మీకు ఇచ్చాడు కాని అది దేవునికే చెందినది. నీవు ఉద్దేశ పూర్వకముగా వాటిని దురపయోగము చేసుకొనకూడదు (1 కొరింథీయులకు 6:19, 20).

పరిశుద్ధాత్ముడు క్రైస్తవులలో నివసించుచున్నాడు కాబట్టి మీరు దేవుని యొక్క నివాస స్థలమై యున్నారు (అపొస్తలుల కార్యములు 2:38; 5:32; గలతీయులకు 4:6; 1 కొరింథీయులకు 3:16; రోమా 8:9). మీరు మీ భాగస్వామి క్రైస్తవులైయున్నట్టయితే దానినిబట్టి మీ శరీరముపై శ్రద్ధ కలిగియుండుటకు ఒక ప్రత్యేక బాధ్యతను కలిగియుంటారు.

మీరు వివాహము చేసుకొనినప్పుడు నీవు ఇంకొక వ్యక్తిపై శ్రద్ధకలిగియుండే బాధ్యతను కలిగియున్నావు. ఇది నీవు శారీరకముగా బలహీనుడవైతే లేదా చనిపోయేంతవరకు కొనసాగించవలసిన ప్రక్రియ. కాబట్టి నీవు ఆరోగ్యముగా నుండుటకు నీకు సాధ్యమైనంత కాలము జీవించుటకు నీ శాయశక్తుల ప్రయత్నము చేయు బాధ్యతను కలిగియున్నావు.[5]

## మీ వివాహమును గూర్చి ఆలోచించండి

రెండవదిగా, మీ వివాహమును గూర్చి జాగ్రత్త కలిగియుండండి. మీ వివాహము కూలిపోయేదిగా ఉండుట కంటే సంతోషకరమైన మరియు ఆనంద భరితమైన వివాహాన్ని నీవు కలిగియుండినట్టయితే నీ పిల్లలు అలాగే మీ మనవళ్ళు మనవరాళ్ళు కూడ ఫలించినవారిగా యుందురు. అనేక సమస్యలను కలిగియుండే అవకాశము కలదు. ఎదిగేటప్పుడును మరియు వివాహము జరిగిన తరువాత కూడ వీరు అనేక సమస్యలను కలిగియుందురు. వాస్తవానికి పిల్లలకు తమ తల్లిదండ్రులు ఒకరినొకరు ప్రేమించుకొనుచున్నారని మరియు అలాగే ఒకరికొకరు విధేయులైయున్నారనే నమ్మకము బహుశ అన్నింటికంటే ఎక్కువ కావలసినది. అటువంటి నమ్మకము నుండి వచ్చే భద్రత మరేయితర మూలమునుండి కూడ రాదు. నీవు నీ భాగస్వామిలో శృంగారమును సజీవముగా నుంచుటకు అనేక సృజనాత్మకమైన – మార్గములను వెదకుతూ మరియు వివాహమును విజయవంతమైనదిగా చూచుకొనుటలో దేవుని యొక్క ఆజ్ఞలను అనుసరించుట ద్వారా – నీవు నీ యొక్క భాగస్వామి యొక్క అవసరాలను తీర్చుటకు శాయశక్తుల ప్రయత్నించినట్ట యితే నీవు నీ జీవితమును మరియు సమాజమును మాత్రమే ఆశీర్వదించుట లేదు గాని నీ మనమళ్ళను మరియు మనవరాళ్ళను కూడ ఆశీర్వదించుచున్నావు.

## మీరు మీ మాదిరిని గూర్చి ఆలోచించండి

మూడవది, మీరు మీ పిల్లలు కోరుకొనేంత దయగలిగిన ప్రజలుగా ఉండండి. మీ పిల్లలకు మేలైనది మరియు సరియైనది బోధించుట ఎంత ప్రాముఖ్యమైనదో మీ పిల్లల ముందు సరియైన మాదిరిని ఉంచుటకూడ అంతే ప్రాముఖ్యమైనది. కొన్ని సార్లు మీ పిల్లలు మీరు చెప్పేది విననట్లుగా కనిస్తారు; కాని నీవు చేసేది తప్పక గమనిస్తారు. మరియు అనేక మార్గాలలో వారు మీలాగే అవుతారు.[6] తిరిగి వారి పిల్లలు సాధారణముగా వారి అడుగుజాడలను అనుసరిస్తారు. కాబట్టి మీ పిల్లలు నిజాయితీ పరులైయుండాలని నీవు కోరుకున్నట్టయితే నీవు నిజాయితీ పరుడవై యుండవలసినవాడవై యున్నావు. వారు కష్టపడి పని చేయాలని నీవు కోరుకుంటే ముందుగా నీవు కష్టపడి పని చేయవలసినవాడవై యున్నావు. వారు సద్భావము కలిగిన వారిగా ఉండాలనుకొంటే నీవు సద్భావము కలిగియుండవలసినవాడవై యున్నావు. వారు దేవుని యొక్క సత్యానికి మొదటిగా ప్రాధాన్యత ఇవ్వాలనుకొంటే నీవు ముందుగా నీ జీవితములో దేవుని యొక్క రాజ్యమును మొట్ట మొదటి స్థానములో ఉంచవలసిన వాడవైయున్నావు. అన్నిటి కంటే పైగా దేవుడు కోరిన ప్రకారము వారు జీవించాలని మీరు కోరుకొంటే ముందుగా మీరు వారియందు మంచి క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి తప్పక మేలైన రీతిలో ప్రయత్నము చేయండి.

"మీ పిల్లలు ఒక ప్రసంగాన్ని వినరు గాని చూస్తారు" అని చెప్పినది వాస్తవము. మీరు మీ మనవళ్ళు మనవరాళ్ళను గొప్పగా జీవించాలను కుంటే మంచిది మరియు దైవిక జీవితము జీవించుట ఎట్లు అని చెప్పుటకు నీ జీవితము ఒక ప్రసంగముగా ఉండనిమ్ము.

## మీ బోధను గూర్చి ఆలోచించండి

నాలుగవదిగా, మీ పిల్లలను ప్రభువు యొక్క బోధలోను మరియు శిక్షలోను పెంచండి.

ఎఫెసీయులకు 6:4లోని పౌలు యొక్క హెచ్చరిక తలిదండ్రులకై వ్రాయబడినది. తమ పిల్లలకు ఇంటిలో దేవుని వాక్యము బోధింపబడునట్లు బోధించుటకు తలిదండ్రులు కూడా తమ బాధ్యతలను అంగీకరించవలసిన వారైయున్నారు.

పాడుటలో తల్లిదండ్రులతో కలిసి ప్రార్థన చేయుటలో మరియు తమ తల్లిదండ్రులు బైబిల్ కథలు చెప్పినప్పుడు వినిన జ్ఞాపకాలను కలిగిన పిల్లలు సంతోషకరమైన పిల్లలు. అటువంటి పిల్లలు సాధారణముగా అటువంటి జ్ఞాపకాలు లేని పిల్లలకంటే కూడా ఎక్కువగా క్రైస్తవులయ్యే అవకాశమును, మరియు వారి పిల్లలు కూడ క్రైస్తవులయ్యే అవకాశము కలదు.

## మీ పౌరసత్వమును గూర్చి ఆలోచించండి

ఐదవదిగా, మీ పిల్లలను బాధ్యతాయుక్తమైన మరియు ఫలవంతమైన పౌరులుగా తీర్చుదిద్దండి. మీ మనవల్లు మనవరాల్లను చూచుకొనుటకు ఎవరో ఒకరు కావాలి. తమకు తాము సమకూర్చుకొనగలిగి, వారి పట్ల బాధ్యతాయుక్తముగా ఉండగలిగిన తల్లిదండ్రులు కావాలి. నీ మనవళ్ళు మనవరాళ్ళు తలిదండ్రులుగా ఈ లక్షణాలను కలిగియున్నారా లేదా అనేది కొంతమట్టుకు మీరు వారిని ఎలా పెంచారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీకు పిల్లలుంటే వారిని చట్టానికి లోబడి జీవించే బాధ్యతను నీవు వారికి బోధించాలి.[7]

మీ పిల్లలను ఫలభరితమైన పౌరులుగా తీర్చుదిద్దుటలో అనేకమైన నియమాలు, ప్రక్రియలు దాగియున్నాయి. పని చేయుట మరియు బాధ్యతలను అంగీకరించుటను నేర్చుకొనుటలో వారికి సహకరించవలెను. వారికి ఇతరులను సరియైన రీతిలో ఆదరించుట, అధికారమును గౌరవించుట, మంచి పౌరునిగా ఉండుటను వారికి నేర్పించవలెను. మంచి విద్యను నేర్చుకొనుట మరియు సాధ్యమైనంత మంచి విద్యను వారికి అందించుటలో సహకరించుము. పిల్లలు తమ నైపుణ్యాలను మరియు అభిరుచులను అభివృద్ధి చేసుకొనుటలో వారికి సహకరించండి – అలాగే డబ్బును కలిగియుండి, దానిని సరియైన రీతిలో ఖర్చుపెట్టుట సమస్యలను పరిష్కరించుకొనుట, సమయాన్ని వివిధ పనులకు కేటాయించుకొను దైనందిన జీవితములోని పనులను తమలో తాము సంభాషించుకొనుటలో వారికి మార్గదర్శకత్వమును దయ చేయుము.

చాలా మంది తల్లిదండ్రులు పర్యావసనములను గూర్చి ఆలోచించకుండా ఈ బాధ్యతలను నెరవేరుస్తూంటారు. ఏది ఏమైనప్పటికి సమాజానికి ప్రయోజనకరమైన వాడిగా పెరుగుటలో నీవు నీ పిల్లలకు సహకరించునట్టయితే గొప్ప మనవళ్ళు మనవరాళ్ళను కలిగియుండుటలో నీకు నీవు సహకరించుకొన్నావు.

## మీ పిల్లల పెండ్లిని గూర్చి ఆలోచించండి

ఆరవదిగా, మీ పిల్లలు క్రైస్తవులను పెండ్లి చేసుకొనుటకు వారిని ప్రోత్సహించండి. మీరు వారిని క్రైస్తవులగునట్లు పెంచుటయే కాదుకాని వారు పెద్దవారైనప్పుడు క్రైస్తవులైన భాగస్వాములను ఎంచుకొనే విధముగా మేలైన రీతిలో వారిని ప్రోత్సహించవలెను. అయితే అది ఎలా? చాలా స్పష్టముగా క్రైస్తవులైన భాగస్వామిని కలిగియుండుట యొక్క ప్రాముఖ్యతను మీరు మీ పిల్లలకు బోధించవచ్చు. అయితే మీరు చేయగలిగేది అంతేనా?

కొంతమంది తమ పిల్లలు ఎవరిని వివాహము చేసుకోవాలనే విషయములో తమకు అధికారము లేదని అభ్యంతరము వ్యక్తపరచవచ్చు. ఏది ఏమైనప్పటికి, యౌవ్వనస్థులైన స్త్రీ మరియు పురుషులు తను సహజీవులను వారే ఎంచుకొనుచున్న సమాజములలో కూడ వారి నిర్ణయాలలో తల్లిదండ్రులు కూడ కొంత భాగమును కలిగియున్నారు. తలిదండ్రులుగా మీరు మీ పిల్లల స్నేహితులను కొంతవరకు నియంత్రించవచ్చు. చాలా సందర్భాలలో మీ పిల్లలు, వారి స్నేహితులుగా కలిగియున్న లేదా సాంఘీక జీవమును గడుపుచున్న ఆమెనో లేదా అతనినో పెండ్లి చేసుకొంటారు కాబట్టి మీ పిల్లలు క్రైస్తవులలో సహవాసము కలిగియుండి జీవించేలా చేస్తే నీ పిల్లలు దాదాపు వారినే పెండ్లి చేసుకోవడానికి ఇష్టపడతారు.

ఉదాహరణకు. అలా చేయాలనుకున్న తలిదండ్రులు అనేక మంది స్నేహితులు ఉంటారని క్రైస్తవ కాలేజీలకు మరియు స్కూల్‌కి మీ పిల్లలను పంపించవచ్చు. అదే విధముగా క్రైస్తవులైన వారితో తమ పిల్లలు సహవాసము కలిగియుండగలిగే ఇతర అవకాశములను కూడ తల్లిదండ్రులుగా ప్రోత్సహించవచ్చు. మీ సమీపములో ఉన్న సంఘము యౌవ్వనస్థులైన వారి కొరకు కార్యక్రమాలను ఏర్పాటు చేయవచ్చు. లేదా చర్చ కార్యక్రమములను నిర్వహిస్తుండవచ్చు. క్రైస్తవులైన యౌవ్వనస్థులలో సమయాన్ని గడిపినప్పటికిని మీ కుమారుడు లేదా కుమార్తె క్రైస్తవులనే వివాహము చేసుకొంటారని ఖచ్చితముగా చెప్పలేము. అయినను ఎన్నడు క్రైస్తవులైన యౌవ్వనస్థులతో సహవాసము చేయని వారికంటే కూడ క్రైస్తవులలో సహవాసము చేయు యౌవ్వనస్థులు క్రైస్తవులనే పెండ్లి చేసుకొనే అవకాశాలు మెండుగా కలవు.

సహజీవినిని ఎన్నిక చేసుకొనుటలో “సన్నిహిత్యపు శక్తి” నా జీవితములో వివరించబడింది. నేను అబిలెన్ క్రైస్తవ కాలేజీకి వెళ్ళాను. ఇప్పుడు అది అబిలెన్ క్రిష్టయన్ యూనివర్శిటి. నేను అక్కడ అందమైన షార్‌లెట్‌ని కలిశాను మరియు వివాహము చేసుకొన్నాను. నేను ఆ కాలేజీలో ఒక క్రైస్తవరాలుని కలిసి పెండ్లిచేసుకొన్నాను అనే వాస్తవము అకస్మాత్తుగా జరిగిందా? నేను అలా అనుకొనుటలేదు. నేను అబిలెన్ కాలేజీకి హాజరైనప్పుడు నేను ఆ కాలేజీలో చదువుతున్న ఒక క్రైస్తవురాలుని కలిసి వివాహము చేసుకోవాలని నిర్ణయించుకొన్నాను. నేను అలాగే చేశా!

అయినను చాలా స్పష్టముగా చూస్తే తమ పిల్లలు జీవితములోని “సన్నిహిత్యపు శక్తి” గూర్చిన క్రైస్తవ తలిదండ్రులు కొంత ప్రాబల్యమును కలిగియున్నారు. వారి పిల్లలు క్రైస్తవులనే పెండ్లిచేసుకొనే విధముగా వారిని ప్రోత్సహించుటకు వారు వారిని ఉపయోగించవలెను. వారలా చేసినట్టయితే, వారు తమ పిల్లలకు సహకరిస్తారు అలాగే వారికి వారు సహకరించుకొనుచున్నారు. గొప్ప మనవళ్ళు మనవరాళ్ళను కలిగియుండటానికి వారు పునాదులు ఏర్పాటు చేసుకొనుచున్నారు!

## ముగింపు

పెద్దవారికి మరియు పిల్లలకు మధ్య గల ప్రధాన భేదమేమనగా పిల్లలు సాధారణముగా ప్రస్తుత కాలము మట్టుకే జీవిస్తారు. వారికి ఇప్పటికేమి కావాలో అదే చాలు, వారి యొక్క క్రియలు పర్యవసనాలేమిటని వారు ఎన్నడును ఆలోచించరు. వారిని గూర్చిన చింత వారికి లేదు. కాని దీనికి వ్యతిరేఖముగా పెద్దవారు ప్రస్తుత కాలము నుండి ముందుకు ఆలోచిస్తారు. వారు వారి యొక్క క్రియల పర్యవసనములను గూర్చి ఆలోచిస్తారు. వారు తమ యొక్క

లక్ష్యాలను చేరుకోవడానికి అప్పటివరకు వచ్చు వాటిని వదులు కొందురు.

మీరు వివాహము చేసుకొన్నదానికి ముందున్న స్థితిని అలోచించుట ద్వారా అనగా - ఎలా జీవించాలి, ఎక్కడ జీవించాలి అని మాత్రమే కాక భవిష్యత్తును చేరుకోవడానికి కావలసిన ప్రాముఖ్య విషయములు మరియు ప్రత్యేకముగా ఈ జీవితము ఆవలికి చేరుకొనుటను గూర్చిన విషయములను చింతించుట ద్వారాను నీ యొక్క పెద్దరికాన్ని ప్రదర్శించవలెను.

మీరు మనవళ్ళు మనవరాళ్ళను కలిగియుండుటయనేది ఈ జీవితములోని ఆలోచన లన్నిటిలో ప్రాముఖ్యమైనది. మీరు గొప్ప మనవళ్ళు మరియు మనవరాళ్ళను కలిగియుందువని ఖచ్చితముగా హామీ ఇవ్వలేదు (బాహ్య ముఖ్య కారణమునుబట్టి) అయినప్పటికి అద్భుతమైన ఆశీర్వాదమును అనుభవించునట్లుగా నీవు నీ జీవితమును ఆవిధముగా జీవిస్తూ ప్రణాళిక చేసుకొనవచ్చు. నిజముగా గొప్పవారైన మనవళ్ళను మనవరాళ్ళను కలిగియుండునట్లుగా మీరు మీ పిల్లలను పెంచునట్లు దేవుడు మీకు సహాయము చేయుగాక!

---

సూచనలు

[1]అయితే, వివాహితులైనవారు పిల్లలను కలిగియుండకపోవుటలో తప్పేమి లేదు. [2]ఆదికాండము 19వ అధాయము చూడు. లోతు వంశస్థుల (మోయాబీయులు మరియు అమ్మోనీయులు) మరియు ఇశ్రాయేలీయుల మధ్య వారి దేశాలలో విరోధము కొనసాగింది. [3]“ఇది దేవుని యొక్క లోకము కాబట్టి, మనమందరము ఒకరితో ఒకరము సంబంధము కలిగి” యున్నాము, దేవుని దర్మశాస్త్రమును ఒక తరము వారు అనుసరించక పోయినట్టయితే అది రానున్న అనేక తరాలపై ప్రభావము చూపుము (R. Alan Cole, *Exodus*, in *Tyndale Old Testament Commentaries* [Downers Grove, Ill.: InterVarsity Press, 1973], 156). ఈ సంతతి వారు ప్రభువును అసహ్యించుకొనినట్లుగా” నిర్గమకాండము వివరించుచున్నది. ఇది వారి తల్లిదండ్రుల పాపము యొక్క పర్యవసానము. [4]“వేల” అనునది బహుశా తరువాత రానున్న అనేక తరాలను గూర్చి సూచించచుండవచ్చు. అలంకార భాషలో, మూడు నాలుగు తరాల వారిని శిక్షిస్తూ, ప్రభువు వేలతరాలపై దయగలిగి యున్నాడని తెలుపుచున్నది (NRSV చూడు). [5]అనారోగ్యము మరియు మరణములనేవి నిరోధించలేనివి. ఈ హెచ్చరిక వివాహములోని భాగస్తులైన వదువు మరియు వరుడు తమ ఆర్యోగమును కాపాడుకొంటూ ఆరోగ్యవంతులై ఉండుటకు వారు చేయగలిగినదంతా చేయవలెనని మాటలు హెచ్చరించుచున్నాయి. ఉదాహరణకు కొన్ని రోగాలు కొన్ని ఆరోగ్య సూత్రాలను పాటించుట ద్వారా అనగా, చేతులను శుభ్రముగా కడుగుకొనుట, పొగత్రాగుట, ఆల్కహల్ త్రాగుట వంటి దురలవాట్లని నిరోధించుట వంటివి చేయవచ్చు. [6]పిల్లలు మంచికైనను లేదా అనారోగ్యముకైనను ఒకేరీతిగానే తమ తలిదండ్రులను అనుసరించరు. ప్రతివ్యక్తి సొంత ఆలోచనా శక్తి మరియు వ్యక్తిగత బాధ్యత కలిగియున్నాడు. (యెహెజ్కేలు 18 చూడు.) [7]పిల్లలు ఫలభరితమైన పౌరులుగా ఎదగటానికి సహకరించే పుస్తకాలలో ఒకటి సామెతలు గ్రంథము. ఈ గ్రంథము పొదుపు, కష్టపడి పనిచేయుట, అధికారమును గౌరవించుట, మాట్లాడునప్పుడు వివేకము కలిగియుండుట, జీవితములోని ప్రతిభాగములో న్యాయమైన రీతిని అనుసరించుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి బోధించుచున్నది.